04_MAY_BOOK_2025_CSNMAG 760 Rear 04/26/2025 9:06 PM Page 28

# పుస్తక సమీక్ష

## నరుడు - నరభక్షక పులులు




**చంపావత్** ఆడపులి 20వ శతాబ్దం తొలినాళ్లలో ఉత్తరాఖండ్, నేపాల్ ప్రజల వెన్నులో వణుకు పుట్టించింది. 1900– 1907 సంవత్సరాల మధ్యకాలంలో ఈ పులి నేపాల్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో దాదాపు 436 మందిని పొట్టన పెట్టుకుందని అంచనా. ఇలాంటి పులిని ప్రసిద్ధ వేటగాడు, జంతు సంరక్షకుడు జిమ్ కార్బెట్ 1907లో అత్యంత చాకచక్యంగా కాల్చిచంపాడు. ఈ వృత్తాంతాన్ని స్వయంగా ఆయనే 'చంపావత్ టైగర్' పేరుతో ఇంగ్లిష్‌లో పుస్తకంగా రాశారు. దాన్ని కందుకూరి రవీంద్రనాథ్ 'చంపావత్ పులి' పేరుతో తెలుగులో అనువదించారు. అయితే, చంపావత్ పులికి నోట్లో పండ్లు విరిగిపోవడంతో వేగంగా పరిగెత్తే జీవులను వదిలి, మనుషులపై పడిందనే విషయం మన మనసుల్ని ద్రవింపజేస్తుంది. ఇప్పుడు కూడా మనుషులపై పులులు దాడిచేస్తున్న సంఘటనలు తరచుగా వింటున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో పులుల, ఇతర వన్యప్రాణుల సహజ ఆవాసాలను కాపాడాలనే సందేశాన్ని ఈ పుస్తకం ఇస్తుంది. ఇందులో జిమ్ కార్బెట్ వేటాడిన ఇతర నర భక్షక పులుల వేట కథనాలను అందించడం విశేషం. రచనా శైలి సరళం, ఆసక్తికరం.

**చంపావత్ పులి**

మూలం: జిమ్ కార్బెట్
అనువాదం: కందుకూరి రవీంద్రనాథ్
పేజీలు: 225; ధర: రూ. 299
ప్రతులకు: ఫోన్: 94407 12903

## తెలుగు నాట భక్తి ఉద్యమ చరిత్ర



**భారతదేశంలో** మధ్యయుగంలో సంభవించిన ఆధ్యాత్మిక విప్లవం భక్తి ఉద్యమం. భగవంతుణ్ని చేరుకోవడానికి జ్ఞాన, కర్మ మార్గాలు కాకుండా భక్తి మార్గంలో సాగిపోవడమే ఈ ఉద్యమ లక్ష్యం. ఉత్తర భారతదేశంలో రామానంద్, కబీర్, గురు నానక్, తులసీదాస్, రవిదాస్ తదితర భక్తి ఉద్యమకారులు కనిపిస్తారు. అదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కృష్ణమాచార్యులు, పోతన, అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య, వీరబ్రహ్మేంద్రస్వామి లాంటివారు భక్తి మార్గాన్ని ప్రవచించారు. అంతేకాదు వీరబ్రహ్మేంద్రస్వామి, ఆయన శిష్యుడు సిద్దప్ప, వేమన ప్రజల్లో గూడుకట్టుకుపోయిన మూఢ విశ్వాసాలను తీవ్రంగా ఖండించారు. వీరు తమ బోధనలు, కీర్తనలు, పద్యాల ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం తీసుకురావడమే కాదు తెలుగు భాషకూ తమ రచనల్లో పట్టం కట్టారు. ఈ వివరాలను పొందుపరుస్తూ డా. ఎస్. నారాయణరెడ్డి 'భక్తికవులు, తత్త్వకవులు, సామాజిక భూమిక' పేరుతో పుస్తకం వెలయించారు. నన్నయ మొదలుకుని దక్షిణాంధ్ర యుగం వరకు ఉన్న ప్రముఖ కవుల భక్తి భావనను రచయిత ఇందులో సమీక్షించారు. ఇంకా తెలుగు నాట భక్తి కవులు సాధించిన సామాజిక ప్రయోజనం, వారి రచనలపై భారతీయ భాషల భక్తి సాహిత్యం ప్రభావం తదితర విషయాలను కూడా వివరించారు. దీనికిగాను 1993లో నారాయణరెడ్డి బెంగళూరు విశ్వావిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. మొత్తం 6 భాగాల్లో సాగిన ఈ రచన సాహిత్య విద్యార్థులకే కాదు జిజ్ఞాసువులకూ మంచి కరదీపిక.

**భక్తికవులు, తత్త్వకవులు, సామాజిక భూమిక**

**రచన:** డా.ఎస్.నారాయణరెడ్డి
**పేజీలు:** 262; ధర: రూ. 250
**ప్రచురణ:** యువభారతి
**ప్రతులకు:** ఫోన్: 93913 73684

## ఘనం.. పీవీ వనం



### మన పెరటి ఆపిల్!

ప్రతి ఇంటి పెరట్లో పెంచుకునే చెట్టు జామ. ఇది ఎక్కని పిల్లలు లేరేమో! జామచెట్లు ఇరవై అడుగుల ఎత్తు పెరుగుతాయి. ఏడాది పొడవునా మనకు జామపండ్లు లభిస్తాయి. దోరగా పండినప్పటి నుంచి జామ చాలా తియ్యగా ఉంటుంది. ఇవి కమ్మని ప్రత్యేకమైన వాసన కలిగి ఉంటాయి. జామ పండులో కమలాపండు కంటే ఎక్కువ మోతాదులో విటమిన్ సి ఉంది. జామ పండ్లలో కొన్ని తెల్లని గుజ్జు, మరికొన్ని ఎర్రని గుజ్జు కలిగి ఉంటాయి. ఈ గుజ్జులో ఉండే గింజలు ఆవ గింజల కన్నా కొద్దిగా ఎక్కువ పరిమాణంలో ఉంటాయి. జామకాయలతో పచ్చళ్లూ, జామపండ్లతో జామ్‌లూ, కాండీలూ చేసుకోవచ్చు. తేయాకుతో టీ కాచుకున్నట్టే జామ ఆకులతో చాయ్ కాచుకుని కొంతమంది తాగుతారు. జామపండు తినడానికే కాదు సంగీత సాహిత్యాల్లో జామపండు ప్రస్తావన ఉంది.

విటమిన్ ఎ, విటమిన్ సితోపాటు జామలో పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. జామ ఆకులు, బెరడు నుంచి తయారుచేసిన పదార్థాన్ని బాక్టీరియా ద్వారా వచ్చే అంటువ్యాధులు, వాపులు, నొప్పి నివారణకు ఔషధంగా వాడుతారు. చక్కెర వ్యాధిని తగ్గించడంలో కూడా జామను ఉపయోగిస్తారు. రుతు సంబంధ బాధల్లో జామ ఆకు రసం ఔషధంగా వాడతారు. జామలోని వాపులను తగ్గించే గుణాల వల్ల రుతుసంబంధమైన సమస్యలు ఉన్నవారికి ఉపశమనం కలిగిస్తుంది. బరువు తగ్గించుకునే ఆహార ప్రణాళికలో జామపండు ఉండాల్సిందే! చాట్ మసాలా చల్లుకొని గాని, ఇతర పండ్ల ముక్కలతో కలుపుకొని ఫ్రూట్ సలాడ్ చేసుకునిగాని తినవచ్చు.

ప్రపంచంలో వంద రకాల జామచెట్లు ఉన్నాయి. మన దేశంలోనూ జామ తోటలను విరివిగా పెంచుతున్నారు. అలహాబాద్ సఫేదా, సర్దార్, లలిత్, అర్క, మృదుల, అమృద్ జామపండ్లు మన దేశంలో పండుతున్నాయి. అలహాబాద్ సఫేదా రకం జామపండ్లు కిలోకి రెండే తూగుతాయి. అంత పెద్దగా ఉంటాయి. జామపండ్లను మెక్సికో, అమెరికా వంటి దేశాల్లోనూ విరివిగా పండిస్తున్నారు. మన రాష్ట్రంలో మామిడిలాగే జామను వాణిజ్యపంటగా రైతులు సాగు చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో జామ తోటలు ఎక్కువగా ఉన్నాయి. జెల్, జామ్, జ్యూస్‌ల తయారీకి అనుకూలమైనందున వాణిజ్యపరంగా జామతోటలు విరివిగా పెంచి లాభపడుతున్నారు.

■ **ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం:

నిజానికి డాక్టర్‌ను ఎవరూ షూట్ చేయలేదు. ఆ సెటప్ అంతా డాక్టరే ఫిక్స్ చేసుకొన్నాడు. ఎప్పుడైతే, రుద్ర తన దగ్గరికి వస్తున్నట్టు చెప్పాడో.. కేసు తనమీదకు రాకుండా ఉండేందుకు, తన కొడుకు అశ్వినే ఇదంతా చేస్తున్నట్టు నమ్మించడానికి ఆ డాక్టర్ గంట ముందే ఓ మాస్టర్ ప్లాన్ వేశాడు. ఎండ తగలగానే భగభగమనేలా వేడెక్కే థర్మైట్ రసాయనాన్ని రివాల్వర్‌కి పూసి, ట్రిగ్గర్‌కు సన్నని అల్యూమినియం తీగను చుట్టి తన చేతికి తూటా తగిలేలా రివాల్వర్‌ను తన క్యాబిన్ కిటికీకి ఎదురుగా ఉన్న బిల్డింగ్ టెర్రస్ మీద సెటప్ చేశాడు డాక్టర్. సరిగ్గా రుద్ర వచ్చేసరికి అది వేడెక్కి.. అల్యూమినియం తీగ కరిగే సమయానికి అక్కడికి వచ్చిన ఓ కాకి రివాల్వర్‌పై వాలింది. దీంతో డైరెక్షన్ మారి ఆ బుల్లెట్ డాక్టర్ గుండెలోపలికి చొచ్చుకుపోయింది. ఫోరెన్సిక్ రిపోర్ట్‌లోనూ ఇదే విషయం తేలింది. కాగా కేసును సగంవరకూ సాల్వ్ చేసిన రామస్వామిని రుద్ర ఎంతగానో మెచ్చుకొన్నాడు.